# భారీ రక్తదాన శిభిరం




నేతాజీ సుబాష్ చంద్రబోస్ జయంతి మరియు రాబోయే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌదరిగూడలోని నల్లా నరసింహారెడ్డి ఫార్మసి మరియు ఇంజనీరింగ్ కళాశాల యందు లయన్స్ క్లబ్ వారి సహాకారంతో భారీ రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో 150 మంది ఫార్మసీ, ఇంజనీరింగ్ విద్యార్థులు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది స్వఛ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల డీన్ డా. కృష్ణమోహన్ చిన్నాల గారు మాట్లాడుతు ప్రతి ఒక్కరు రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని, సమాజం పట్ల ఇదో సామాజిక భాధ్యతగా స్వీకరించాలని కొరారు. ఇంజనీరింగ్ డీన్ డా.జనార్ధన్ రాజు గారు మాట్లాడుతు అన్ని దానాల్లో కెల్లా రక్తదానం చాలా గొప్పదని, ఒక్కరి రక్తదానం ద్వారా ముగ్గురు రోగులకు ఉపయోగం కలుగుతుందని తెలిపారు. క్యాంపస్ డైరక్టర్ డా.సి.వి. కృష్ణారెడ్డి గారు రక్తదాతలందరికి పేరు పేరున అబినందనలు తెలిపారు.